

2న హనుమాన్ జయంతి 2లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

| ఏపీ & తెలంగాణ | ఏప్రిల్ | 01 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 204 | పేజీలు : 12 | వెల : 5/- |
|---|---|---|---|---|---|---|


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు

96765 49223

నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



# అసెంబ్లీలో ప్రభుత్వం టైం వేస్ట్!

- సమస్యలు చర్చకు రాకుండా సర్కారు అడ్డంకులు
- కేరళ ప్రచారం కోసం 30నే అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్, నీలగిరివార్త :** ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ఫైనాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4గంటలు వృథా చేశారని.. మండి పడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్‌రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీం కోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ,

మిగతా 2వ పేజీలో...

# మూసీ ముచ్చట్లు!

## పునరుజ్జీవ కార్యాచరణపై ఆన్‌లైన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :** మూసీ పునరుజ్జీవ పనులను ప్రజా స్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్‌లో మెయిల్‌ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సంప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి

మిగతా 2వ పేజీలో...

# అసోం ఓటర్లకు బీజేపీ దాసోహం

- మహిళలకు 3వేల తాయిలం, 31 హామీలు
- అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల



**గౌహతి :** త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదయ పథకంకింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల

మిగతా 2వ పేజీలో...



# 31 రోజులు!

- ఇరాన్‌తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం
- సెకనుకు 9.8 లక్షలు ఖర్చు చేస్తున్న అగ్రరాజ్యం
- టెహ్రాన్‌పై కొనసాగుతున్న భీకర దాడులు
- ఇరాన్ ఆయుధ నిల్వల డిపోపై బాంబుల వర్షం

2లో



# ఇరాన్.. ఇంకా కిరాక్!

- హార్మూజ్ జలసంధిపై పట్టుబిగింపు
- నౌకలకు టోల్ విధింపు
- ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్లు వసూలు

2లో



# రాజకీయాల్లోకి టెన్నిస్ దిగ్గజం

- బిజెపిలోకి లియాండర్ పేస్
- మంత్రులు కిరణ్ రిజిజు, ముందార్ సమక్షంలో చేరిక

2లో




# పాడి.. సీబీఐ ఆఫీసుకు రండి!

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు
- 4వ తేదీన విచారణకు రావాలని ఆదేశాలు
- కరీంనగర్ సీపీ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు

2లో

# కేరళంలో రాహుల్ జోరుగా ప్రచారం

- ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కయిందని విమర్శలు
- అందుకే శబరిమలపై మాట్లాడడం లేదని ఆరోపణ
- మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత



**తిరువనంతపురం :** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండో రోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్ కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు

మిగతా 2వ పేజీలో...

# బెంగాలీలను అవమానిస్తున్న బిజెపి

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం



**కోల్‌కతా :** భారతీయ జనతా పార్టీపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక'పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తిచేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30 వేల అప్లికేషన్లు దాఖలైనట్లు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్

మిగతా 2వ పేజీలో...




# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

2లో

# ఆటోలకు గ్యాస్ కొరత

- తక్షణమే సమస్య పరిష్కరించండి
- కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ

2లో

# అమరావతిపై కేంద్రం చట్టం

- నేడో, రేపో పార్లమెంటు ముందుకు బిల్లు
- దీనిని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైకాపా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి
- పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు పిలుపు

**అమరావతి, నీలగిరివార్త :** అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో.. మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. దాంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారన్నారు. 2019లో మనం మళ్లీ గెలిచిఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని

మిగతా 2వ పేజీలో...



# 2నుంచి గ్రామసభల నిర్వహణ

- కొత్త పథకాలపై ప్రజలకు అవగాహన
- కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఏప్రిల్ 2 నుంచి గ్రామ సభలు, వార్డు సభలను కచ్చితంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సభలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలు, పురోగతిపై మంగళవారం సచివాలయంలో రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలియజేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాల గురించి ప్రజలకు

మిగతా 2వ పేజీలో...

neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03

బుధవారం
01 - ఏప్రిల్ - 2026


## ఏప్రిల్ 24వ తేదీన జిల్లా న్యాయవాద సహకార సొసైటీ ఎన్నికలు

**నీలగిరి వారనిజామాబాద్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా న్యాయవాద పరస్పర సహకార సొసైటీ 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నికలు ఏప్రిల్ 24వ తేదీన నిర్వహించబడుతున్నట్లు ముఖ్య ఎన్నికల అధికారి న్యాయవాది మల్లెపూల జగన్మోహన్ గౌడ్ సహాయ ఎన్నికల అధికారి పులి జైపాల్ తెలిపారు. మెత్తగా 12 డైరెక్టర్లకు గాను నిజామాబాద్ చెందిన 4 నాలుగు డైరెక్టర్ పోస్ట్ లకు ఎన్నికల నామినేషనల పత్రాల స్వీకరణ ఏప్రిల్ 15మరియు 16తేదీలలో జిల్లా కోర్టు ఆవరణలో లోని సొసైటీ కార్యాలయంలో స్వీకరించబడుతుందని 17వ తేదీన నామినేషన్ పరిశీలన, 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణ అవకాశం ఉంటుందని 20 తేదీరోజు సాయంత్రం 5 గంటలకు అర్హులైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారని, ఏప్రిల్ 24వ తేది నాలుగు డైరెక్టర్ పోస్ట్ లకు ఎన్నికలు నిర్వహిస్తామని అదే రోజు డైరెక్టర్ల ఎన్నిక అనంతరం పూర్తిస్థాయి సొసైటీ కార్యవర్గాన్ని ఎన్నిక చేయడం జరుగుతుంది వారు తెలిపారు కనుక నిజామాబాద్ జిల్లాలోని సహకార సొసైటీ న్యాయవాదసభ్యులందరూ ఈ ఎన్నికల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

## 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'

### ను సద్వినియోగం చేసుకుంటాం: సీఎం చంద్రబాబు



రాజధాని అమరావతి కేంద్రంగా దేశంలోనే క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్‌ను హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు బృహత్ ప్రణాళికను ప్రకటి ంచారు. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలను తొలిగా అందిపుచ్చుకుని 'అమరావతి క్వాంటం వ్యాలీ' (ఏక్యూవీ) ఏర్పాటు చేస్తున్నట్లు వెల్ల డించారు. మంగళవారం అమరా వతిలో జరిగిన 'క్వాంటం హార్డ్‌వేర్ ఉత్పత్తి ఎకోసిస్టం' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా అమరా వతిని ప్రపంచపటంలో నిలబెట్టడమే లక్ష్యమని స్పష్టం చేశారు.గతంలో ఐటీ రంగాన్ని అందిపుచ్చుకున్న తరహాలోనే, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీలోనూ 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను సద్వినియోగం చేసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. "గతంలో సరైన మౌలిక సదుపాయాలు లేనప్పటికీ, ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసి ఐటీ నిపుణులను తయారు చేశాం. కరోనా సమయంలో ఇక్కడి వ్యాక్సిన్లు 100 దేశాలకు సరఫరా అయ్యాయి" అని ఆయన గుర్తుచేశారు. ఈ అనుభవంతోనే క్వాంటం టెక్నాలజీలోనూ ముందడుగు వేస్తున్నా మన్నారు.అమరావతిలో క్వాంటం టెక్నాలజీని ప్రోత్సహిం చేందుకు 8 టవర్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల సహకారంతో ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలలో శ్రావణి రెడ్డి.

రాష్ట్రంలో ఉత్తమ కార్యకర్తగా తనకంటూ ఓ స్థానాన్ని కైవసం చేసుకున్న గూడూరు మహిళా నాయకురాలు మట్టం శ్రావణి రెడ్డి.

ముఖ్యమంత్రి ద్వారా సన్మానం.

**నీలగిరి వార్తమార్చి 31గూడూరు ప్రతినిధి**

మంగళగిరిలో జరుగుతున్నటువంటి తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు.ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తలుగా 19 మందిని ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ క్యాడర్.వారిలో మన గూడూరు నియోజకవర్గానికి చెందినటువంటి మహిళా నాయకురాలు మట్టం శ్రావణి రెడ్డిని అభినందించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు ఈ విధంగా జాతీయ అధ్యక్షులు నారా.చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోవడానికి ముఖ్య కారణం మా శాసనసభ్యులు గౌరవనీయులు డా పాశిశీ సునీల్ కుమార్ ఎప్పుడూ మా వెన్నంటే ఉండి మమ్మల్ని ముందుకు నడిపించే నాయకుడు మా శాసనసభ్యులుకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియాజేశారు.రాబోవు రోజులలో మరింత ఉన్న స్థానాలకు ఎదగాలని మట్టం శ్రావణి రెడ్డిని ఆశీర్వదించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది అని అనడానికి ఇదొక నిదర్శనం.




## బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం

**కోల్‌కతా,మార్చి31నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమా నాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాం కురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్య ర్థులు ఎవరనేది కాకుండా తన నాయ కత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చే శారు. ఓటర్ల జాబితాలో అవక తలను ప్రధానంగా ఆమె తన ప్రసం గంలో ప్రస్తావిస్తూ,

# 5మండలాల ఎస్టీలతో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్.





కోట :మండల కేంద్రంలోని షాది మంజిల్ నందు మంగళవారం గూడూరు నియోజకవర్గంలోని 5 మండలాల ఎస్టి ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా!! పాశిం సునీల్ కుమార్.పేదల ప్రజల మనిషి, సేవకుడు, నాయకుడు ఎమ్మెల్యే డా!! పాశిం సునీల్ కుమార్ ఏఆర్డీ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన ఈ కార్యక్ర మంలో గ్రామాల్లో ఎస్టీలు మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరి ంచేందుకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కోట మండల తాసిల్దార్ జె జె రావు ,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్,మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఆర్డీ సంస్థ బషీర్ మాట్లాడుతూ.. నియో జకవర్గంలో ఎస్టీ కులాలకు సంబంధించి అవసరమైన సంక్షేమ పథకాలు రోడ్లు తదితర అంశాలపై గౌరవ ఎమ్మెల్యేకి అధికారులకు తెలియచెప్పాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమా నీకి పిలవగానే హాజరైనందుకు ఎమ్మెల్యే డా!! పాశిం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.గూడూరు శాసన సభ్యులు డా!! పాశిం సునీల్ కుమార్ మాట్లా డుతూ.. ఏఆర్డీ సంస్థ ఎంతో చురుగ్గా పనిచేస్తుందని నా నియోజ కవర్గంలో ఎస్టి కులాల వారు క్షేమంగా ఉండాలని నా జీవితం పేద ప్రజలతోనే వారి కోసం ఏదైనా చేస్తానని అధికారులు నాయకులు సంక్షేమం అభివృద్ధి ఏదైనా ముందుగా వారికి అందించాలని వారి గ్రామాల్లో తాగునీరు రోడ్డు, పక్క గృహాలు,వారికి అవసరమైన రేషన్ కార్డ్,ఆధార్ కార్డ్, తదితర ఏమి అవసరం ఉన్నా ముందుగా వారికే చేయాలని ఆదే శించారు.ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వందలాది మంది ప్రజలు పాల్గొని గూడూరు శాసనసభ్యులు డా!! పాశిం సునీల్ కుమార్ కి వినతి పత్రాలు అర్జీలు అందించారు ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించిన నేనున్నాను అని భరోసా ఇచ్చి, ఆయన సంబంధిత అధికారులకు, లబ్ధిదా రులు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, మాజీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి,జిల్లా రైతు కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్,శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చిల్లకూరు దశధర రామిరెడ్డి, మండల రైతు అధ్యక్షులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, వాకా విజయ భాస్కర్ రెడ్డి,PACS అధ్యక్షులు రవి రెడ్డి, మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మీజురు మధుబాబు, టీడీపీ సీనియర్ నాయకులు నౌషాద్ భాష, నియోజవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వాటం భేటీ చెంగల్ రావు,మండల యువత అధ్యక్షులు చల్ల సురేష్ బాబు, జిల్లా మహిళా కార్యదర్శి సిద్ధపరెడ్డి పోలమ్మ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి, బూత్ ఇంచార్జి నాగేంద్రబాబు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కర్లపూడి కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లె మల్లు వెంకటకృష్ణారెడ్డి, అనూక్, నియోజవర్గం సోషల్ మీడియా ఆర్గనైజర్ సెక్రెటరీ వేణు, చిరంజీవి,సిద్దవరం సర్పంచ్ రామయ్య, జనసేన పార్టీ నాయకులు ప్రశాంత్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పద్ధతిలో... మూసీ పునర్జీవనం పనులు

- 15 రోజులపాటు ప్రజల అభిప్రాయాలను ఆన్లైన్ లో నమోదు చేసుకుంటాం
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ అవుతుంది
- అధికారులకు 24/7 మూసీసబ్ కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**తెలంగాణ బ్యూరో, మార్చి 31,నీలగిరి వార్త:**

మూసీ పునర్జీవనం పనులు ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగు తాయని డిప్యూటీ సీఎం, మూసీ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి, మూసీ క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యుడు పొన్నం ప్రభాకర్ తో కలిసి మూసీ పునర్జీవనం పనుల ప్రగతిపై సవివరంగా అధికారులతో చర్చించారు.

## 31వ రోజుకు చేరుకున్న ఇరాన్ యుద్ధం

పేలుడు పదార్థాలు, ఎయిర్ ఆపరేషన్స్, నేవీ డిఎ÷-లాయ్‌మెంట్, మిస్సైల్ డిఫెన్స్, ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్‌తో అన్ని ఖర్చులు లెక్కేస్తున్నారు. ఎస్ఐపీఆర్ఐ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మునిషన్స్, మిస్సైళ్లకు ఎక్కువ ఖర్చు అవుతోంది. ప్రతి రోజు వాటి కోసం సుమారు 3040 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అంటే మొత్తం ఖర్చులో అది 36 శాతంగా ఉంది. తోమాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లు, జేడీఏఎం బాంబులు, ప్రిసిషన్ గైడెడ్ బాంబులు ఉన్నాయి. వైమానిక ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 2327.5 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రోజు వారి ఖర్చులో ఇది 27.5 శాతంగా ఉంది. నౌకాదళ ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 1475 కోట్లు ఖర్చు చేస్తున్నారు. యుద్ధ నౌకల మోహరింపు, డెస్ట్రాయర్లు, సబ్‌మెరైన్లు ఈ జాబితాలో ఉన్నాయి. మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ థాడ్, పాట్రియాట్, ఏజిష్ బీఎండీ కోసం ప్రతి రోజు సుమారు 902 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది రోజువారీ ఖర్చులో 11 శాతంగా ఉన్నట్లు పరిశో ధకులు చెబుతున్నారు. ఇంటెలిజెన్స్, సైబర్ ఆపరేషన్స్ కోసం 427 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఐఎస్ఆర్ ఎలాట్‌ఫామ్స్, శాటిలైట్ ఇమేజ్‌లు, సైబర్ ఆపరేషన్స్ దీంట్లో ఉన్నాయి. పర్సనల్, లాజిస్టిక్స్ కోసం ప్రతి రోజు 285 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధం ఖర్చు మితిమీరిన నేపథ్యంలో.. ఈ అంశంపై గల్ఫ్ దేశాలతో అమెరికా చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. యుద్ధ ఖర్చుల్లో గల్ఫ్ దేశాల సహాయాన్ని అమెరికా కోరే అవకాశాలు ఉన్నాయి. 1990లో జరిగిన గల్ఫ్ వార్ సమయంలో జపాన్, జర్మనీ దేశాలు అమెరికాకు సాయం చేశాయి. ప్రస్తుతం తమకు నష్ట పరిహారం చెల్లించాలని ఇరాన్ కూడా డిమాండ్ చేస్తున్నది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలను అమెరికా సాయం కోరే

# షాద్ నగర్ చౌరస్తా విస్తరణకు రంగం సిద్ధం

### షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

### చౌరస్తా ప్రాంగణాన్ని పరిశీలించిన హెచ్ఎండిఏ ఏఈ విశ్వతేజ

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్ నగర్ :ఎంతోకాలంగా షాద్ నగర్ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న చౌరస్తా విస్తరణ కార్యక్రమం త్వరలోనే అధికారులు చేపట్టే అవకాశాలు ఉన్నాయని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ స్పష్టం చేశారు. మంగళవారం పట్టణ చౌరస్తాలో హెచ్ఎండిఏ కు చెందిన ఏఈ విశ్వతేజ సందర్శించి ప్రాంగణాన్ని పరిశీలించారు. చౌరస్తా విస్తరణలో భాగంగా సదర్ ప్రాంతాన్ని తిలకించారు. ఈ సందర్భంగా చౌరస్తా విశేషాలను స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, పెంటయ్య, కళ్యాణ్ కార్ దిలీప్, నాయకులు ముబారక్ అలీ ఖాన్, సాదిక్, వీర్లపల్లి మహబూబ్ తదితరులు వారి వెంట ఉన్నారు. ఎంతోకాలంగా చౌరస్తా విస్తరణ పనులు చేపట్టేందుకు రంగం సిద్ధం అయ్యిందని అయితే అన్ని అవసరాలకు అనుగుణంగా ప్రజల సౌకర్యార్థం చేపట్టబోయే పనులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిలబడతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో పట్టణ అభివృద్ధికి పూర్తి సహకారం ప్రజలు వ్యాపారస్తులు అందిస్తున్నారని చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువును సుందరీ కరణ చేయాలనీ వినతి పత్రం

### హైదర్ నగర్ ఎంసీపీఐ (యూ) పార్టీ కన్వీనర్ ఇక్రాన్ షేక్ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

. ఆల్విన్ కాలనీ సర్కిల్ హైదర్ నగర్ లో గల అలీ తలాబ్ చెరువును సుందరీకరణ చేయాలనీ ఆల్విన్ కాలనీసర్కిల్ ఉప కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2022లో శిలాఫలకం వేసి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు మురుగునీరు చెరువులో కలవడం వలన చెరువు నిండా గుర్రపు డెక్క నిండిపోయింది. ఓ పక్క దుర్వాసనలను వెదజల్లుతుంది మరోపక్క దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో స్థానికంగా ఉన్న ప్రజలు అనారోగ్య సమస్యలకు పాలవుతున్నారని,.పక్కనే ఉన్న గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు, ప్రజలు డెంగ్యూ లాంటి ప్రాణాంతక జ్వరాలతో ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని కమిషనర్ కి వివరించడం జరిగింది. హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువులో గుర్రపు డెక్క వెంటనే తొలగించి ప్రజలను ఆరోగ్యాలు అవకుండా కాపాడాలని, చెరువు సుందరికరణ పనులను వెంటనే పూర్తిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లెమురళి, హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్, స్థానిక వాసులు అఫ్రోజ్, జహంగీర్ ముస్తఫా హాజరయ్యారు.




# శ్రీ చైతన్య స్కూల్ ఆదిభట్ల బ్రాంచ్ లో తల్లిదండ్రులకు పాదపూజ

**హైదరాబాద్ నీలగిరి వార్త (మార్చి 31):**

స్థానిక శ్రీ చైతన్య ఆదిభట్ల పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి,విద్యార్థుల చేత తమ తల్లిదండ్రులకు పాద పూజ చేయించి, వారి నుండి విద్యార్థులకు ఆశీర్వాదాలను అందజేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దిల్సుక్నగర్ విద్యాసంస్థల ఎ జి ఎం ఎం వెంకటరెడ్డి హాజరై, మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండి సంస్కారం సామాజిక విలువలతో కూడిన విద్యను అందించాలని ఈ దిశగా తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హ్యాపీ క్లబ్ 2.0 నిర్వహించి తల్లిదండ్రులను ఉత్సాహపరిచే విధంగా వివిధ రకాల ఆటలు ఆడించి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి ,రవితేజ. కోఆర్డినేటర్స్ పుల్లారావు, రవికుమార్. ప్రిన్సిపల్స్ సతీష్, హుస్సేన్. డీన్స్ మహిపాల్ రెడ్డి, సాయికుమార్,ఏ వో వెంకటేశం,ఇస్మాయిల్ ఇన్చార్జులు తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# యావపూర్ గ్రామంలో సిసి రోడ్ల ను ప్రారంభించిన

# 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం





### గ్రామ సర్పంచ్ సాకలి శివ లీల లక్ష్మణ్

### చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్ కృషితో

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ 10 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్ల పనులు చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ సాకలి శివలీల లక్ష్మణ్ పేర్కొన్నారు వారు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ కృషితో గ్రామంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి 10 లక్షల నిధులు కేటాయించడం సంతోషకరమని బీమ్ భరత్ కృషితో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామంలో వివిధ పనులు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ కూడా తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో. గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మీ ప్రవీణ్, వార్డు మెంబర్లు, మరియా సంజీవ్, కుమార్, గ్రామస్తులు. రాములు, అశోక్, మహేందర్, మల్లయ్య, సత్యనారాయణ, అనంతయ్య, నర్సింలు, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నూతన అధ్యక్షుడు

### వికారాబాద్ జిల్లా బీఎస్పీ అధ్యక్షులుగా దండు వెంకట్

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా దండు వెంకట్ నియామకం జరిగింది. ఈ నియామకాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రక్రియలో జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు దండు వెంకట్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని, బహుజన వర్గాల హక్కుల సాధనలో ముందుండి పోరాటం చేస్తానని వెంకట్ పేర్కొన్నారు. జిల్లాలో పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసి, కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వం ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.ఈ నియామకంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, దండు వెంకట్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




# ఎంఈవోగా వెంకటయ్య కృషి, నిబద్ధత అభినందనీయం - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, మార్చి 31 నీలగిరి వార్త**

ఎంఈవోగా వెంకటయ్య కృషి, నిబద్ధత అభినందనీయమని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూర్ మండల ఎంఈవోగా సేవలందిస్తూ పదవి విరమణ పొందిన వెంకటయ్య ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటయ్య ఉపాధ్యాయుడిగా,ఎంఈఓగా సుదీర్ఘకాలం పాటు తాండూర్ ప్రాంతంలో విద్య అభివృద్ధికీ కృషి చేస్తూ ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నతికీ కృషి చేయడం జరిగిందని,అదే విధంగా విద్యా రంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విధి నిర్వహణలో వెంకటయ్య అంకితభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.పదవి విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు , పట్టణ కౌన్సిలర్స్, నాయకులు పలువురు పాల్గొన్నారు.






# మహిళల సంతోషమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, మార్చి 31 నీలగిరి వార్త :**

మహిళల సంతోషమే ప్రభుత్వ ధ్యేయం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో దాదాపు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా మహిళామణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని తెలిపారు.బస్సు సర్వీసులు సరిపోవడం లేదని ప్రభుత్వం దృష్టికి రావడంతో మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తూ, ఆర్టీసీతో సమన్వయం చేసి కొత్త బస్సులను ప్రవేశపెట్టినట్లు వివరించారు.ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల అనేక నిరుపేద మహిళలకు ఎంతో లాభదాయకంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు , డి ఎం సురేష్, మాజీ డీసీసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గౌడ్, కర్ణం పురుషోత్తం, ప్రభాకర్ గౌడ్ పట్టణ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్.సి.ఏ కార్యదర్శిగా ఎన్నికైన జీవన్ రెడ్డి గారిని సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన మన్నే జీవన్ రెడ్డి గారిని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు సన్మానించారు. హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎంపిక పట్ల ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి గారు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి లిచెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి















**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్‌నగర్: పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ఒక వరమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం, జిల్లేడ్ చౌదరిగూడ మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన చెక్కులను మంగళవారం స్థానిక నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**లబ్ధిదారుల వివరాలు:**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది బాధితులకు ఈ ఆర్థిక సహాయం అందింది:

ఎదిర: ఉరడి లక్ష్మమ్మ

చౌదరిగూడెం: వడ్డే అమృత

పిర్జాపూర్: ఈద ఆశన్న

తుమ్మలపల్లి: పిట్ట బుచ్చయ్య

చలివేంద్రంపల్లి: పి. హాసిని

పెద్ద ఎలికిచర్ల: బొట్ల సాయిచరణ్

లచ్చంపేట: చుక్క కుమార్

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి స్వరూప రాములు, కొందుర్గు మాజీ జెడ్పీటిసి తనయుడు రామకృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, బాబురావు, సింగపూర్ రాంరెడ్డి, రమేష్ నాయక్ పాల్గొన్నారు. అలాగే మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మోహనా చారి, వివిధ గ్రామాల సర్పంచులు రవి నాయక్, అక్రమ్ భాయ్, విజయ దామోదర్ రెడ్డి, వెంకటయ్య, సోనీ శేఖర్, కన్న జంగయ్య, రామ్ చరణ్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు చెక్కులు కొండంత అండగా నిలుస్తాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలను అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు, మాజీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మూడు లక్షల యాభై వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్






**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రఫియా బేగం, కోటిరెడ్డి, గుడిపల్లి శిరీష, సుబ్బారావు, లలిత, గుత్తి నాగభూషణం గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద మూడు లక్షల యాభై వేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..లిఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు..ప్రజాపాలనలో పేద ,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు మరియు శోభాయాత్రలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారికి అందజేసి ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, మోటె శ్రీనివాస్ యాదవ్, గుమస్తా మధుసూదన్, సుజాత, సుధాకర్, మరియు జహంగీర్, రఘు గౌడ్, బురాన్, బాల్ రెడ్డి మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# జానంపేటలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం





**నీలగిరి వార్త ప్రతినిధి**

ఫరూఖ్‌నగర్ (జానంపేట): ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా జానంపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కల్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

ఆధ్యాత్మిక శోభతో పులకించిన ఆలయంవేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన కల్యాణ వేడుకను అంజయ్య యాదవ్ భక్తులతో కలిసి కూర్చుని తిలకించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజా క్షేమమే ధ్యేయం: అంజయ్య యాదవ్ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. స్వామివారి దివ్య కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతిని, ఐక్యతను పెంపొందించడానికి తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో బక్కని నరసింహులుతో పాటు పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు:

వంకాయల నారాయణరెడ్డి (మాజీ మార్కెట్ చైర్మన్)

గణేష్ (మాజీ జడ్పీ వైస్ చైర్మన్)

లక్ష్మణ్ నాయక్ (మండల అధ్యక్షుడు)

కౌన్సిలర్లు: పిల్లి శారద శేఖర్, గోపాల్, ఎస్పీ శివ.మాజీ కౌన్సిలర్లు: వెంకట్రాం

## ప్రమాదవశాత్తు అగ్నికి అహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" కార్యాలయ గోదామును సందర్శించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

125 – గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో ఇటీవల విద్యుత్ షాక్ తో అగ్నికి ఆహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" గోదాము ఘటన స్థలిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సందర్శించి బాధితుడు, ఈవెంట్స్ నిర్వాహకుడు వన్మాల రాకేష్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అగ్నికి ఆహుతైన గోదాములోని ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ఆదుకుంటామన్నారు.బాధితుడిని పరామర్శించిన వారిలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చంద్రశేఖర్ గౌడ్, ఉపేందర్, ఆంజనేయులు, బోయిని మహేష్, సుంకరి శివ, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సంగమేష్, హమీద్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, జునైద్, శివా నాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.









## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసులు విజయ ఏనుగుల కి రూ. 19,000/-బాచుపల్లి వాసులు, వాసుదేవ రెడ్డి పోలీస్ గారికి రూ. 60,000/- , రాజేశ్వర్ రెడ్డి అడ్డు గారికి రూ. 60,000/- , పోచారం కీర్తి గారికి రూ. 44,500/- సూరారం వాసులు యలం వినోదా గారికి రూ. 60,000/-.లను అందజేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీత రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మిడ్-డే మీల్‌పై ప్రశ్నించిన చిన్నారులకు శిక్షలా అవమానం

**మోకాళ్లపై కూర్చోబెట్టి భోజనం నిరాకరణ;**

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ఆశ్రయించిన న్యాయవాది కట్ట శ్రీకాంత్ రెడ్డి**

నీలగిరి వార్త/మార్చి 31/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని బీసీ గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న అమానుష ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. పాఠశాలలో మిడ్-డే మీల్ నాణ్యత మరియు పరిమాణంపై ప్రశ్నించిన చిన్నారులపై ప్రధానోపాధ్యాయురాలు ఆగ్రహంతో మోకాళ్లపై కూర్చోబెట్టి అవమానపరచడం, వారికి భోజనం ఇవ్వకుండా నిరాకరించడం వంటి చర్యలు అత్యంత క్రూరమైనవి మరియు ఖండించదగ్గవి. ఈ ఘటనపై న్యాయవాది మరియు సామాజిక కార్యకర్త కట్ట శ్రీకాంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి ని కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పిల్లలు తమ హక్కుల కోసం ప్రశ్నించడం నేరం కాదు. అలాంటి సందర్భంలో వారిని శారీరకంగా మరియు మానసికంగా వేధించడం అమానుషం. ఇది బాలల హక్కులపై ఘోర ఉల్లంఘన" అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, పాఠశాలలో హింస రహిత వాతావరణం కల్పిస్తూ, మిడ్-డే మీల్ నాణ్యతపై కఠిన పర్యవేక్షణ ఉండేలా చర్యలు




తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై కమిషన్ సానుకూలంగా స్పందించి, రేపు సంఘటన స్థలానికి వచ్చి బాధిత ఘటనపై ప్రత్యక్ష విచారణ చేపట్టనున్నట్లు తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# సోషల్ మీడియాలో 'అతి' చేస్తే కటకటాలే.

**వ్యక్తిగత దూషణలు, విద్వేష పూరిత పోస్టులపై నిఘా..**

**వేములపల్లి ఎస్ ఐ డి. వెంకటేశ్వర్లు హెచ్చరిక**

నీలగిరి వార్త/ మార్చి 31/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

సోషల్ మీడియా వేదికగా విచ్చలవిడితనానికి పాల్పడితే, ఊరుకునే ప్రసక్తే లేదని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయ నాయకులను, జర్నలిస్టులను, ఇతర సామాన్యులను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెట్టినా, వారి గౌరవానికి భంగం కలిగించినా, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నెట్టింట జరిగే ప్రతి కదలికపై పోలీసుల నిఘా ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వాడుకోవాలని, తప్పుడు ప్రచారాలతో సమాజంలో విద్వేషాలు నింపవద్దని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, రెచ్చగొట్టే పోస్టులకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఎస్ఐ డి వెంకటేశ్వర్లు సూచించారు.




# మహాలక్ష్మి పథకం విజవంతం





**తెలంగాణ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 10.000 కోట్ల రూపాయలు ఆదా -**

**దేవరకొండ డిపో పరిధి బస్సులలో 2.64 కోట్ల ప్రయాణాలకు గాను రూ.142 కోట్లు ఆదా**

**ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల్లో మహిళల కోసం మహా లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణింప చేయడం జరిగిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పదివేల కోట్ల రూపాయలు ఆదా కావడం పట్ల దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి పథకం పై జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి పథం అనే నినాదంతో ప్రారంభించినమహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి పది వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారం రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థిక భారం లేకుండా స్వేచ్ఛగా ప్రయాణిస్తూ, తమ దైనందిన అవసరాలను సులభంగా నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత దిశగా ఇది ఒక కీలకమైన అడుగు అని, ఈ పథకం వల్ల మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు. ఇకపై కూడా ప్రజల సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ప్రతి మహిళ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందిన మహిళలను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, ఆర్.ఎం (ఎం) నల్లగొండ భీంరెడ్డి, డీఎం విజయ కుమారి, డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు ఎంఎఫ్ కృష్ణయ్య,వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి, ఆర్టీసీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సకల దేవతల నిలయం గోమాతలోనే

# వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం

నీలగిరి వార్త, సూర్యాపేట:

హిందూ ధర్మంలో సకల దేవతలు గోమాతలోనే కొలువై ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గల గోశాలలో ఆధ్యాత్మిక సేవకులు, శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు ఓరుగంటి సోమన్న 89 వ జన్మదిన సందర్భంగా గోపూజ నిర్వహించి, గోవులకు గో గ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓరుగంటి సోమన్న సూర్యాపేట పట్టణంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తన వంతుగా సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఓరుగంటి సోమన్న కు శ్రీ వాసవి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. అనంతరం దేవాలయం ఆవరణలో ఫ్రూట్ కటింగ్ నిర్వహించారు. ఓరుగంటి సోమన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఆధ్యాత్మిక సేవకులు ఓరుగంటి సోమన్న సేవలను కొనియాడారు. అంతకుముందు లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ సెంటర్ వద్ద పేద ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోష్టి భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్, బిక్కు మల్ల కృష్ణ, సోమా ధనుంజయ్, శ్రీరంగం రాము, వెంపటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు







**ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్ అందజేసిన ఎస్పీ శరత్చంద్ర పవార్**

దేవరకొండ నీలగిరి వార్త

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిచర్లపల్లి గ్రామంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ లారీ డ్రైవర్లకు క్లీనర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ నేతృత్వంలో పోలీస్ శాఖ వినూత్నంగా చేపడుతున్న అలైవ్... అరైవ్ కార్యక్రమంలో భాగంగా భారీ లారీ డ్రైవర్లకు క్లీనర్లకు ఇతర వాహన డ్రైవర్లకు చిన్నఅడిచర్లపల్లి పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని.. సూచించారు. అనంతరం ద్విచక్ర వాహన చోదట్లకు 20 పైగా ఉచితంగా హెల్మెట్లను ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన కొండమల్లేపల్లి సిఐ, ఎస్ఐ లతోపాటు సహకరించిన గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్యకు ఎస్పీ అభినందనలు తెలియజేశారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ఆటో డ్రైవర్ లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి.**

**ద్వి చక్ర వాహనాలు నడిపేవారు, వెనక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి**

నీలగిరి వార్త, సూర్యాపేట:



వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ అన్నారు. మంగళవారం కొత్త బస్టాండ్ సమీపంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని అన్నారు. డ్రైవర్ కు రెండు పక్కల ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. కార్లలో ప్రయాణం చేసే వారు సీట్ బెల్టు పెట్టుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే బండి సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఆటోలు, ట్రాక్టర్ లలో సౌండ్ సిస్టమ్ పెట్టుకుని వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 12 మందికి జైలు శిక్ష విధించడం జరిగిందని చెప్పారు. రోడ్డు నియమాలు పాటించాలని జాగ్రత్తగా వాహనాలు నడిపించాలని, రోడ్డు పక్కన నడుస్తున్న పాదాచారులను గుర్తించాలని, ఎదురుగా వస్తున్న వాహనాలను, పక్క నుండి వెళుతున్న వాహనాలు చూసి వాహనాలు నడపాలని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో ఏట రోడ్డు ప్రమాదంలో 7,000 మంది మరణిస్తున్నారని ఆయన అన్నారు. వారి మరణాల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆయన అన్నారు. ప్రజల భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం, పట్టణ ఎస్ ఐ లు ఏడుకొండలు, ఐలయ్య , స్థానిక ప్రజలు, ఆటో డ్రైవర్ లు, టాక్సీ డ్రైవర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి ఉపాధ్యాయులు

దేవరకొండ నీలగిరి వార్త

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్దేవరకొండ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 38 సంవత్సరాలపాటు ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందించి నేడు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న రెబెకా సదానందం ని గౌరవప్రదంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుండి విద్యను ఆయుధంగా తీసుకుని ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన రెబెకా సదానందం మూడు దశాబ్దాలకు పైగా కాలం పాటు అపారమైన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మహనీయురాలని కొనియాడారు. గ్రామీణ ప్రాంత బాలికలకు విద్యా ప్రాధాన్యతను చాటి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఆయన అభినందించారు. ఇలాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ, ఉపాధ్యాయుల పాత్రను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. అనంతరం రెబెకా సదానందం కి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానం చేసి, విశ్రాంత జీవితం ఆరోగ్యకరంగా, సుఖ శాంతియుతంగా కొనసాగాలని ఆయన కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి మురళి, ఎంఇఓ మాతృ నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామపంచాయతీ నాలుగు షెడ్ల టెండర్ ఘన విజయం

గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

గ్రామ సర్పంచ్ భాషవోయిన నీల కొమురయ్య

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నాలుగు షెడ్లను లీజుకు ఇవ్వడానికి టెండర్ ప్రక్రియను గ్రామపంచాయతీ సర్పంచ్ భాషవోయిన నీల కొమురయ్య దూరదృష్టి సమర్థవంతమైన నాయకత్వం పారదర్శక విధానంతో మార్చి 31, 2026న ఉదయం 10:00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ టెండర్ ప్రక్రియకు విశేష స్పందన లభించగా మొత్తం 8 మంది అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు గ్రామపంచాయతీ నిర్ణయించిన ప్రారంభ ధర రూ. 2,200 కాగా టెండర్‌లో పాల్గొన్న అభ్యర్థులు పోటీగా ధరలను పెంచుతూ చివరకు రూ. 2,700కు ధర పలికారు దీంతో తుది నిర్ణయంగా ప్రతి షెడ్డు నెలసరి అద్దె రూ. 2,700గా ఖరారు చేస్తూ టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు ఈ టెండర్లలో బచ్చు రాజు, మొలుగూరి ప్రశాంత్, పులింటి సంపత్, వొల్లల రజితలు అత్యధిక ధర పలికి నాలుగు షెడ్ల టెండర్‌ను సొంతం చేసుకున్నారు టెండర్ నిబంధనల ప్రకారం డిపాజిట్‌గా రూ. 5,000 మరియు రసీదు ఖర్చుగా రూ. 1,000 చెల్లించాల్సి ఉండగా ప్రతి నెల గ్రామపంచాయతీకి రూ. 2,700 చొప్పున అద్దె చెల్లించాల్సి ఉంటుంది ఎంపికైన వారు వెంటనే కొంత మొత్తాన్ని చెల్లించి మిగిలిన మొత్తాన్ని నిర్ణయించిన గడువులో చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు ఒక సంవత్సరం కాలపరిమితితో అమల్లో ఉండే ఈ లీజుల ద్వారా గ్రామపంచాయతీకి స్థిరమైన ఆదాయం లభించడమే కాకుండా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం



చేకూరుతుందని అధికారులు తెలిపారు గ్రామాభివృద్ధి పట్ల అంకితభావంతో పారదర్శకంగా టెండర్ ప్రక్రియను నిర్వహించిన సర్పంచ్ భాషవోయిన నీల కొమురయ్య నాయకత్వాన్ని గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు చివరిగా సర్పంచ్ భాషవోయిన నీల కొమురయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడం పరిశుభ్రత ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి ఎస్ స్వప్న ఉపసర్పంచ్ మేకల బాబు వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని టెండర్ ప్రక్రియను విజయవంతం చేశారు


## ఎల్కతుర్తి గ్రామ శివారు ఇంట్లో దొంగతనం రూ.95 వేల ఆస్తి అపహరణ

ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి గ్రామ శివారులో గల ఒక ఇంటిలో దొంగతనం జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది గ్రామానికి చెందిన నరిగె సంధ్య (భర్త: రవి) ఇంట్లో ఈ ఘటన చోటుచేసుకుంది మంగళవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను తెరిచి అందులో ఉన్న బంగారం, వెండి మరియు నగదును దొంగిలించారు దొంగిలించబడిన వస్తువుల్లో సుమారు 9.4 గ్రాముల బంగారం (విలువ రూ. 54,000), 214.100 గ్రాముల వెండి (విలువ రూ. 21,000), నగదు రూ. 20,000 ఉన్నట్లు బాధితురాలు తెలిపారు. మొత్తం నష్టం సుమారు రూ. 95,000గా అంచనా వేస్తున్నారు సమాచారం అందుకున్న వెంటనే ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ బాధితురాలి ఇంటికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు అక్కడికక్కడే ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి, క్లూస్ టీంను పిలిపించి విచారణ చేపట్టారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు





# శిధిలావస్థలో తాళ్లపూడి పోలీస్ స్టేషన్






**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి పోలీస్ స్టేషన్ శిధిలావస్థకు చేరింది సరైన కార్యాలయం లేక పోలీసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు పోలీస్ స్టేషన్ భవనం పైన పటారం, లోన లొటారం అణా మాదిరిగా మారింది. రంగులతో అందంగా కనబడుతున్న తాళ్లపూడిరక్షకబటుల కార్యాలయానికి ప్రకృతి నుంచి సైతం రక్షణ కరువైంది పేరుకే పోలిస్ స్టేషన్ అది. ప్రభుత్వ కార్యాలయాలన్ని ఒకే ప్రాంగణం లో వుండాలన్న ఆనాటి ఎన్టీఆర్ పరిపాలన సమయం లోనే పోలీస్ స్టేషన్ కు కూడా స్థలాన్ని ప్రభుత్వ కార్యాలయాల చెంత కేటాయించారు. మిగతా కార్యాలయాల కు స్వంత భవనాలు ఏర్పడ్డాయి కానీ, ఒక్క పోలీస్ స్టేషన్ కి మాత్రం స్థలం ఉంది తప్ప నేటికి స్వంత భవనం లేదు. స్టేషన్ కి వివిధ సందర్భాలలో వచ్చే ఉన్నత పోలీస్ అధికారులను దాదాపు పుష్కర కాలం నుండి శాశ్వత భవనం కొరకు స్థానిక మీడియా గుర్తు చేయటం తప్ప రక్షణ లేని ఆ భవనం లాంటి షెడ్ లోనే నడిచి పోతోంది. గత గోధావరి పుష్కరాల సమయం లో పోలీస్ వెయిటింగ్ కోసం తాత్కాలికం గా వేసిన షెడ్డే ఈ రోజు వరకు పోలీస్ స్టేషన్ గా కొనసాగుతోంది. ఎస్సై గా వచ్చిన ప్రతి ఒక్కరు ఆ కాస్త నీడను బోట్లు పెట్టి, అతుకులు వేస్తూ, అట్ట పిటింగ్ లతో మేక తోలు కప్పుకుని గాంబీర్యం తో కొన సాగుతున్న నేపథ్యం లో ఇక ఎంత కాలం శుష్కించిన నా కట్టడం లో నివాసిస్తారు? మీరు శాశ్వత భవనాన్ని కట్టించుకోండి అంటూ ఒక్కొక్క పార్టు విడిపోయే పరిస్థితికి వచ్చింది. స్టేషన్ పై కప్పు మొత్తం రేకు తుప్పు పట్టి కన్నాలు పడి వెలుతురు రాకుండా ఆపింది కానీ, ఇటీవల వచ్చిన వర్షాన్ని మాత్రం నే ఆపలేనని అందేమో వర్షం నీరు అంతా లోపలకు దిగి, రికార్డులు తడిచే పరిస్థితి ఎదురైంది. ఒక ప్రక్క కరెంట్ తో పని చేసే కంప్యూటర్లు, ఒక ప్రక్క రికార్డులు తడవకుండా సిబ్బంది అయితే ఆందోళనకు గురయ్యారు. ప్రతిక్షణం ప్రజల భద్రత ప్రజల సంరక్షణ పాటుపడుతున్న పోలీసులకు ప్రభుత్వం స్పందించి నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించవలసిన అవసరం ఉంది శ

## చల్లపల్లి పోలీస్ స్టేషన్ లో భారీ పేలుడు..

**కృష్ణాజిల్లా: అవనిగడ్డ**

పోలిస్ స్టేషన్ నుండి పరుగులు పెట్టిన సిబ్బంది...సీజ్ చేసినటపాసులు కారులో ఎక్కిస్తున్న సమయంలో భారీ పేలుడుఎస్ఐ తో పాటు మరో ముగ్గురుకి గాయాలుకోర్ట్ కానిస్టేబుల్ పరిస్థితి విషమంకారు పూర్తిగా దగ్ధం.కోర్టుకు తరలిస్తున్న జరిగిన ఘటన.



## దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజమండ్రి లోని వృద్ధాశ్రమాలకు భోజనాలు చీరలు పంపిణీకారింగుల సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థముగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రాజమండ్రి బొమ్మూరు ప్రాంతంలోని రూతు ఓల్డ్ ఏజ్ హోమ్ కి, గుడ్ కేర్ వృద్ధాశ్రమానికి భోజనాలు, చీరలు పంపిణి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, ప్రకాష్ లు పాల్గొన్నారు.




## యస్సి వద్దు యేసయ్య ముద్దు శ్యామ్ రవి ప్రకాష్

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

కొవ్వూరు యస్సి వద్దు యేసయ్య ముద్దు అనే నినాదం తో క్రైస్తవులు పోరాటనికి సిద్ధం కావాలని క్రిస్టియన్ సేవా సంఘ్ జాతీయ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ పిలుపు నిచ్చారు దేశంలో క్రైస్తవ్యం స్వీకరించిన ప్రతీ వ్యక్తిని ఇండియన్ క్రిస్టియన్ గా గుర్తించి ఇ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ కల్పించలని ప్రభుత్వనీ డిమాండ్ చేశారు యస్సి లు క్రైస్తవ్యం స్వీకరించిన తరువాత వారి యస్సి హోదా రద్దు చేస్తూన్నప్పుడు మాల క్రైస్తవులు మాదిగ క్రైస్తవులు అని సర్టిఫికెట్స్ ఎందుకు ఇస్తున్నరనీ ప్రశ్నించరు క్రైస్తవులకు ప్రత్యేక దేశం కోసం పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైదని గుర్తు చేశారు త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని దేశయాప్తం గా హక్కుల రక్షణ కొరకు ఉద్యమిస్తామని రవిప్రకాష్ తెలిపారు



# చదువుతోపాటు సంస్కారం, మానవతా విలువలు నేర్పించాలి

24 నెలల్లో కేవలం విద్యా వ్యవస్థ బలోపేతం కోసమే రూ.1000 కోట్లు.

టి.మేఘారెడ్డి ఎం.ఎల్.ఏ, వనపర్తి

విద్యాపర్తిగా పేరొంది దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం శుభసూచకమని, విద్యార్థులకు విలువలతో కూడిన చదువు, సంస్కారం, తల్లిదండ్రులపై భక్తిశ్రద్ధలు ఉండేలా విద్యా బోధన చేయాలని దాంతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను రాణించేలా ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి.మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన "బచ్ పన్" పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తన సొంత ప్రాంతం మీద ఉన్న అభిమానంతో ఎంతో కొంత సేవ చేసుకోవాలన్న దృక్పథంతో ఈ పాఠశాలను ఏర్పాటు చేసిన మీరాసీపల్లి శ్రీనివాసులు గారికి, ఆయన కుమారులకు ఎం.ఎల్.ఏ అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తుందని ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ లాంటి అనేక వాటిపై దృష్టి సారించి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విద్యాసంస్థలు ఉండేలా చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి, ఒక నూతన చట్టం తీసుకువచ్చారని, తల్లిదండ్రులను సరిగా చూసుకోలేని వ్యక్తుల జీతాల నుంచి 10 నుంచి 15 వేల రూపాయలను అందజేసే విధంగా చట్టం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పలువురు నిరుద్యోగులకు అందుకు సంబంధించిన బుక్ మెటీరియల్ ను పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి.రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్. క్రాంతి గౌడ్, పాఠశాల యాజమాన్యం పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలసమస్యలుపరిష్కరించాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని అంగన్వాడి టీచర్లకు ఆయాలకు వేసవి సెలవులు ఇవ్వాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సిడిపిఓ నాగలక్ష్మి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు పి విజయ్ కుమారి అధ్యక్షతన జరిగిన సభలో అంగన్వాడి జిల్లా అధ్యక్షులు సిహెచ్ మాణిక్యంబ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. సుందర్ బాబు మాట్లాడుతూ 2014 నుండి కేంద్ర ప్రభుత్వం2019 నుండి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని 42 రోజుల చారిత్రక సమ్మె సందర్భంగా వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చిన తమ అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తామని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పినటువంటి కూటమి ప్రభుత్వం ఇప్పటికీ వేతనాలు పెంచకపోవడం సంక్షేమ పథకాల అమలు చేయకపోవడం అన్యాయమన్నారు ప్రభుత్వ సానుకూలంగా రాష్ట్రంలో లక్ష మందికి పైగా పనిచేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులుఏ. సి.హెచ్.బ్రహ్మమ్మ ప్రాజెక్టుకార్యదర్శి, ఎన్.శాంతకుమారి, ఎస్.సుజాత,టి.భాస్కరం,ఎన్.శ్రీదేవి,పిసుశీల,వి.వసంత,ఆర్.చైతన్య ,వి.శ్రీదేవి తదితరులు ప్రాజెక్టు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రేపు ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి లో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం లో అయ్యప్ప జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగు తున్నాయి. బుధవారం ఉదయం అభిషేకములు ప్రత్యేక పూజలు మొదలు మధ్యాహ్నం భారిగా అన్న సమారాధన కార్యక్రమం వరకు విజయవంతం గా నడిచేందుకు ఏర్పాట్లు చేశారు. చుట్టూ ప్రక్కల గ్రామాలకు కేంద్రంగా తాళ్లపూడి లో అయ్యప్ప కొలువు తీరి సుమారు నాలుగు దశాబ్దాల నుండి పూజలు అందుకుంటున్నారు. ఆలయాల అభివృద్ధి, అన్న దానాలకు కారకులు సింహాద్రి జనార్ధన రావు నేతృత్వం లో బ్రహ్మశ్రీ కందుకూరి భాస్కర శర్మ అద్వర్యం లో జరిగే ప్రత్యేక పూజలు, గోధావరి నది జలాల సేకరణ వంటి కార్యక్రమాలను వీక్షించి, అన్న ప్రసాదాన్ని స్వీకరించేందుకు చుట్టుపక్కల గ్రామ భక్తులు రావాలని జన్మదినోత్సవ కమిటీ కోరింది.



# టీజీఎస్ఆర్టీసీ కూకట్ పల్లి డిపోలో మహాలక్ష్మి వేడుకలు...







**మహిళా ప్రయాణికులు రాష్ట్రవ్యాప్తంగా 10,000 కోట్ల రూపాయలు ఆదా..**

**మహా లక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువు లాంటిది.. డిపో మేనేజర్ హరి**

నీలగిరి వార్త - కూకట్ పల్లి ప్రతినిధి

టీజీఎస్ఆర్టీసీ కూకట్ పల్లి డిపో జరిగిన సమావేశంలో మహిళా ప్రయాణికులు రాష్ట్రవ్యాప్తంగా 10,000 కోట్ల రూపాయలు ఆదా చేశారు అని ప్రధాన అతిథిగా విచ్చేసినా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుకట్పల్లి ప్రిన్సిపల్, డాక్టర్ చందన తెలపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకాన్ని మహిళా సాధికారతకు ఉత్తమ మార్గంగా అభినందించారు. రెగ్యులర్గా వివిధ మార్గాలలో ప్రయాణిస్తున్న ఐదుగురు మహిళా ప్రయాణికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డిపో మేనేజర్ హరి , మాట్లడుతూ మహా లక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువు లాంటిది, ప్రభుత్వాని కి కూడ మంచి పేరు తేచ్చి పెట్టింది. ఈ పథకం మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని, తెలియజేసినారు. ప్రజాపాలన ప్రజా పరిరక్షణ పథకంలో భాగంగా ఏఐఎన్ యూ, వైద్య బృందంచె టిజి ఎస్ ఆర్టీసీ ,కేపీ డిపో ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిచారు,వైద్య బృందం ఆరోగ్య చిట్కాలు, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ఇంజనీర్ బాలరాజు,

# చౌటచెరువు రోడ్ మరమ్మతు పనులు ప్రారంభించిన సర్పంచ్ పలుస.శ్రీనివాస్ గౌడ్

నీలగిరి వార్త మార్చి 31.పెద్దమందడి.వనపర్తి జిల్లా ప్రతినిధి.

పెద్దమందడి మండలం, మణిగిల్ల గ్రామ చౌటచెరువు అలుగు నుంచి, చేరు మైసమ్మ వరకు పోయే బాట చాలా బురదగా, మనుషులు నడవలేని, గుంతలు ఏర్పడి వాహనాలు పోలేని పరిస్థితుల్లో ఉన్నం దున గ్రామ సర్పంచ్ పలుస. శ్రీనివాస్ గౌడ్ తన సొంత ఖర్చుతో జేసీబీ ఏర్పాటు చేసి ఆ యొక్క చేనులకు పోయే రోడ్డుకు మొరం కొట్టించే పనులు బుధవారం ప్రారంభించడం జరిగినది. మనుషులు నడుచుకుంటూ పోయేదానికి చాలా ఇబ్బందిగా ఉండేది. ఇట్టి సమస్యను గ్రామ రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి తన సొంత ఖర్చుతో గ్రావెల్ తో రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించినారు.రైతులు గ్రామ సర్పంచ్ పలుస.శ్రీనివాస్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ తో పాటు..గ్రామ పెద్దలు కూడా పనుల పర్యవేక్షించారు. ఈ కార్యాక్రమంలో,ఎస్.రాములు, పోతుల రాంరెడ్డి, కొములయ్య, బాలరాజ్, గొంది. ప్రతాప్, గొంది.రామకృష్ణారెడ్డి, ఎం. బుచ్చన్న, కావలి ఉషన్న, ఆనంద్ రెడ్డి బోయిన్ కృష్ణ ఎం.తిరుపతయ్య, మందడి. శ్రీను, మందడి.బందన్న, కావలి.ఉషయ, గ్రామ యువకులు,బి.బాలకృష్ణ, బి.గణేష్, మందడి సాయి, కావలి చెన్నకేశవ నాయుడు బోరింగ్ అంజి, రైతులు భాస్కర్ రెడ్డి సత్తిరెడ్డి, సింగం.ఆంజనేయులు, దుర్గ.సత్తి, ఉప్పరి.చెన్న కేశవు, విష్ణు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# రైతుల మేలుకోసం మార్కెట్ కమిటీలు కృషి చేయాలి...

**సమర్థవంతమైన నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరం...**

**అన్నదాతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది...**

**కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

నీలగిరి వార్త మార్చి 31 కొత్తపేట మండలం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ, వారికి అన్ని విధాలా మేలు చేయడానికి కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు నిచ్చారు.ముందుగా రావులపాలెం పార్టీ కార్యాలయం నుండి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ రావులపాలెం సెంటర్ లో ఉన్న కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ గా ఎం కె ఆర్ ఫంక్షన్ కి చేరుకున్నారు.అనంతరం ఎం కె ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవంలో అయన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర బీసీ కోఆపరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి,అనపర్తి తెలుగుదేశం నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ, గ్రంధాలయ చైర్మన్ సాయి బాబు, రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, డీసీఎంస్ చైర్మన్ పిచ్చేట్టి చంద్రమౌళి, రామచంద్రపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రిషి,కె వి సత్యనారాయణ రెడ్డి, పాలూరి సత్యానందం తదితరులతో కలిసి పాల్గొన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా రంజకమైన పాలన అందిస్తుందన్నాచేసే నాయ కులకు, ప్రజల్లో ఉండే నాయకులకు ఎన్డీఏ కూటమి తరపున కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మఃశుభపరిణామమన్నారు. కొత్తపేట నియోజద్ధి పథంలో నడిపించారన్నారు. ఒకనాడు వెనుకబడిన గ్రామంగా ఉన్న వానపల్లిని ముఖ్యమంత్రి సైతం వచ్చి అభినందించేలా వారు అభివృద్ధి చేశారన్నారు.ఇక కొత్తపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన కంఠంశెట్టి శ్రీనివాసరావు సుదీర్ఘంగా తెలుగుదేశం మండల పార్టీ ప్రెసిడెంట్ గా, కొత్తపేట గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా అనేక సేవలు అందించారని అటువంటి నాయకునికి అవకాశం ఇవ్వడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు దక్కిన గౌరవంగా ఎమ్మెల్యే అభివర్ణించారు. వ్యవసాయం, రైతన్నల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల్లో 10 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తుందన్నారు. వ్యవసాయ వృద్ధి రేటు 15శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించడం, బిందు సేద్యం, గిట్టుబాటు ధరలు,ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాల్లో పెనుమార్పులు తీసుకొస్తున్నారన్నారు. తన హయంలోనే రావులపాలెం మార్కెట్ యార్డు నిర్మాణం జరిగిందన్నారు.అరటి, కొబ్బరి పంటల ఉప ఉత్పత్తులపై సైతం దృష్టి సారించాలన్నారు. అరటి వ్యర్థాలతో ఉత్పత్తులు తయారు చేయడానికి ఎంఎస్ఎమ్ఈ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.దేవరపల్లి లో బనానా ఇంక్యూబేషన్ సెంటర్ ఏర్పాటుకు రెండు ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి రైతన్నల సంక్షేమానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా తొలి తిరుపతిలో600 మంది మహిళల చేసామూహిక కుంకుమ పూజలు.

పెద్దాపురం నీలగిరి వార్త

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలంలో వేంచేసియున్న శ్రీ శృంగారవల్లభ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామి వారి కల్యాణోత్సవములు సందర్భంగా 31-03-2026 మంగళవారం ఉదయం 9:00 గంటలకు సుమారు 600 మంది మహిళలు చే ఉచిత సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.పూజకు సంబంధించిన యావత్తు పూజ సామాగ్రి దేవస్థానం వారు ఏర్పాటు చేసినారు అని పూజ ఆనంతరం పూజలు చేసుకున్న ముత్తైధువులుకు అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్టు ఆలయ ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. పై పూజా కార్యక్రమములు లో ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణా చార్యులు, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీమతి మొయిళ్ళ సంధ్యకృష్ణమూర్తి, ధర్మకర్తలు మరియు తిరుపతి గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణ మూర్తి పాల్గొన్నారు.






# ఘనంగా జగ్గంపేట డివిజన్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ చిహ్నం టవర్ ప్రారంభోత్సవం

జగ్గంపేట నీలగిరి వార్త


కాకినాడ జిల్లా జగ్గంపేటలో జగ్గంపేట డివిజన్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో కరెంట్ ఆఫీస్ వద్ద నిర్మించిన యూనియన్ టవర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ట డిస్కం ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్ కె గణపతి, డిస్కం అధ్యక్షులు, ప్రాంతీయ కార్యదర్శి వివిఎస్ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టవర్ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గణపతి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు కోసం నిరంతరం పోరాడుతూ ఉంటామని ప్రధాన సమస్య అయిన జేఎల్ఎం గ్రేడ్ 2 రెగ్యులర్ విషయంలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారందరినీ శాలువాలు, పూలమాలతో సత్కరించారు.ఈ సమావేశంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు పి.శ్రీనివాసరాజు, డివిజన్ కార్యదర్శి మురళి కృష్ణ ప్రాంతీయ అధ్యక్షులు ఎం.వి రమణ, ఆర్ రాంబాబు, పిఎస్ నారాయణ, డి రాజశేఖర్, పి సత్యనారాయణ , నాగేంద్ర, వీరేంద్ర, రాజబాబు తదితరులు పాల్గొన్నారు ..





# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన డాక్టర్. జిల్లెల.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్

నీలగిరి వార్త మార్చి 31. వనపర్తి జిల్లా ప్రతినిధి.



హైదరాబాద్ నగరంలోని యూసుఫ్ గూడ చెందిన మెహరున్నిసా బేగం, ఆరోగ్య ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ,32,000 మంజూరు కాగా ఆ చెక్కును రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి లబ్దిదారు కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో డా.జి.చిన్నారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు డా.జి.చిన్నారెడ్డి గార్కి కృతజ్ఞతలు తెలియజేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రైతుల ప్రతి పంటలకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి!






**డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి.**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆత్మహత్యలను నివారించాలి.**

**జస్టిస్ బి చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

దేశంలో నిరుద్యోగం లేకుండా ఉండాలంటే, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించి కొత్త వంగడాలను తయారు చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే నిరుద్యోగం లేకుండా పోతుందని బి.చంద్రకుమార్, కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని అబ్బనికుంట తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో రాష్ట్ర రైతుసంక్షేమ సమితి, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సు ప్రారంభం అయ్యే ముందు ఈ మధ్యకాలంలో మరణించిన రైతన్న ఉద్యమ నేత, అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత కూసం రాజమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని సదస్సు తెలియచేసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ బి.చంద్రకుమార్ సదస్సునుద్దేశించి మాట్లాడుతూ మన దేశంలో వ్యవసాయ రంగంపై 60% మంది ఆధారపడి జీవిస్తున్నారు ఇటువంటి రంగాన్ని బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను ఆపాలంటే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనుకొని దీని నివారణకు ఏ రకంగా చర్యలు చేపట్టాలి అనే ఉద్దేశంతో డాక్టర్ స్వామినాథన్ కమిటీని వెయ్యడం జరిగింది. ఇట్టి కమిటీ అనేక రకాలుగా ఆలోచించి కొన్ని కొత్త వంగడాలను దిగుబడి పెరిగే విధంగా తయారుచేసి రైతాంగానికి దిగుబడి వచ్చే విధంగా విత్తనాలను అందించాలని ఇట్టి పంటలు ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేపట్టాలని రైతులకు రూపాయి పెట్టుబడికి మరో 50 పైసలు కలిపి మొత్తంగా రూపాయిన్నర అందించాలని ఆవిధంగా నివేదికను ప్రభుత్వానికి అందించడం జరిగింది. కానీ ఈరోజు వరకు ఏ ప్రభుత్వాలు చేయకుండా వ్యవసాయ రంగాన్ని ఏ రకంగా నిర్వీర్యం చేయాలనే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈనాటి వరకు ఆలోచిస్తుంది ఇతర దేశాల కొన్ని పంటలను మన దేశంలో విచ్చలవిడిగా ఎలాంటి సుంకాలు లేకుండా అమ్ముకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వారికి అనుమతులు ఇవ్వడాన్ని చూస్తే మన వ్యవసాయ రంగాన్ని మరింత నిర్వీర్యం చేసే ఆలోచనతో ఉందని అన్నారు. దీని ఉద్దేశంగానే రైతులు పండిస్తున్న పంటలకు పూర్తిస్థాయిలో ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించ కపోవడం, నాణ్యమైన విత్తనాలను అందించకపోవడం, విచ్చలవిడిగా విత్తన కంపెనీలకు అనుమతి ఇవ్వడం, ఇట్టి కొన్ని కంపెనీలు నకిలీ విత్తనాలను తయారు చేయడం, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించకపోవడం వలన నష్టంలో వ్యవసాయ రంగం ఉండడం జరుగుతుంది. రైతులకు విత్తనాలు ప్రభుత్వ పూర్తి కథతోనే ఇప్పటికైనా అందించాలి, పంటకు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోవడం రైతుల ఆత్మహత్యల పరంపర ఈరోజు వరకు కొనసాగుతూనే ఉన్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే రైతులు, రైతు సంఘాలు ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఏర్పడిందని చంద్రకుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ రైతులు అనేక నష్ట కష్టాలకు ఓర్చుకొని పంటలు పండిస్తే సరైన ధరలు రాక పెట్టిన పెట్టుబడి రాకపోవడం మూలంగా అప్పుల ఊబిలో కూరుకుపోయి కొట్టుమిట్టు ఆడుతున్నారు. ఇట్టి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతుల పంటలకు సరైన ధరలు ప్రకటించకపోగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే విదేశీ పంటల దిగుమతికి విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ, సుంకాలను ఎత్తివేసిన కారణంగానే మన పంటలకు సరైన ధరలు రాకపోవడానికి కారణమని అన్నారు. కేంద్రం తెచ్చిన మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటానని చెప్పిన మోడీ ఈరోజు వరకు పూర్తిస్థాయిలో ఇట్టి చట్టాలను విరమించుకోకుండా ఎలాగైనా చట్టాలను అమలు చేసే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నాడన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే విధంగా చూస్తున్నాడన్నారు. ప్రభుత్వాలు మన పంటలకు సరైన ధర ఉండాలన్న మన వ్యవసాయం నష్టాల్లో లేకుండా ఉండాలన్న రైతులమంతా ఐక్యంగా ప్రభుత్వాలపై పోరాటాన్ని కొనసాగించి మన హక్కులను మనం సాధించుకున్నప్పుడు మాత్రమే మన వ్యవసాయాన్ని మనం నిలబెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని వెంకట్ నారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే 10 డిమాండ్లను అమలు చేయాలని ఈసందర్భంగా రాష్ట్ర సదస్సు తీర్మానించింది. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఓదల రాజయ్య,తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ సోమ రామ్మూర్తి, రాష్ట్ర కార్యదర్శి పల్నాటి మల్లేశం, తెలంగాణ రైతు సంక్షేమ సమితి, వంగూరు నరసింహ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రైతు సంక్షేమ సమితి, సంగతి రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి, వన్నాల తిరుపతిరెడ్డి, ఇందూరి తిరుపతి, మస్కు తిరుపతి, ఊరటి అంశాల రెడ్డి, మమ్మద్ షేక్ హుస్సేన్, వరికల కిషన్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు 200 మంది కార్యకర్తలు

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి.

### వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.సుజాత.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ హెడ్ పోస్టాఫీసు సెంటర్ లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఆటో నడిపేటప్పుడు యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేస్తే వచ్చే ప్రమాదాలు తదితర ట్రాఫిక్ రూల్స్ వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సీఐ కోడూరి సుజాత మాట్లాడుతూ వాహనం నడిపే వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ని తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపే వారు హెల్మెట్ ని ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవ్ చేసేవారు సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, లైసెన్స్ లేని వారు, మైనర్ వ్యక్తులు వాహనం నడపరాదని సూచించారు. వాహన దారులు తమ వాహనానికి నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై తగిన అవగాహన కలిగి ఉండి ప్రమాదాలను నివారించాలని సీఐ సుజాత కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్.ఐ కుమారస్వామి, ట్రాఫిక్ సిబ్బంది, 100 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




## ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం**

**పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో**

**సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడి కూడా మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....65 మంది లబ్ధిదారులకు 65 లక్షల 7540 వేల రూ విలువగల కళ్యాణ లక్ష్మి మరియు 87 మంది లబ్ధిదారులకు 34 లక్షల 21వేయి రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు.అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా 5660 మందికి 40కోట్ల 39 లక్షల 38వేల 452 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామన్నారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.





# ప్రభుత్వాల నిర్లక్ష్యం – సమన్వయ లోపం బీసీల పట్ల సానుకూలంగా వ్యవహరించాలి

**బీసీల ఆత్మ గౌరవానికి - భద్రతకు "బీసీ రక్షణ చట్టం"తేవాలి!**

**ఏప్రిల్ 26 నుండి చేపట్టే జన గణనలో బీసీ కుటుంబాలను లెక్కించాలి!!**

**ఏప్రిల్లో నల్ల చొక్కాలు,నల్ల బ్యాడ్జీలతో నిరసనలు!కవులు, కళాకారులు, ఉద్యమకారులు,పాల్గొనాలని విజ్ఞప్తి**

**పాలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జనాభాలో 56.33 శాతం ఉన్న బీసీలపై రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు చిత్త శుద్ధి లేక నిర్లక్ష్యం వల్ల, స్వాతంత్ర్యం సిద్ధించి 79 ఏండ్లు అయినను స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగ ఫలాలు బీసీలకు అందక,బడ్జెట్లో బీసీ జనాభన నిధులు కేటాయింపు జరుగక బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ప్రమోషన్లలో,ఉద్యోగ పరంగా,క్రీడల్లో వెనుకబడి పోతూ,చివరికి కుల చేతి వృత్తులు సాగక బీసీల బ్రతుకులు చితికి పోతున్నాయని పాలాస నరేందర్ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ మాట్లాడుతూ అన్నారు.

2026-27 బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీరని అన్యాయం2026-27 ఆర్థిక సం!!కు గాను బడ్జెట్ రూ.3,24,234 కోట్ల నిధుల్లో 56.66 శాతం ఉన్న బీసీ సంక్షేమానికి కంటి తుడుపు చర్యగా కేవలం రూ.12,511కోట్ల నిధులు (3.85శాతం) కేటాయింపు ఎంతవరకు సమంజసమని, ఏటా 20 వేల కోట్ల చొప్పున 5 ఏండ్లకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని, చట్టబద్ధంగా బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని,కుల చేతి వృత్తుల సంక్షేమంకై, యువతకు ఉపాధికై సరిపడు నిధులు కేటాయిస్తామని, కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు పాలకమండల్లను ఏర్పాటు చేస్తామని, విధ్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తామని చెప్పి అందుకు సరిపడు నిధులు కేటాయించక పోవడం బీసీ వర్గాలకు నిరాశ కలిగించిందని నరేందర్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో రాజకీయంగా చేసిన వాగ్దానాలను చిత్త శుద్ధితో అమలు చేయాల్సిందే!బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి,పంచాయతీలో కేవలం 17 శాతం ,మున్సిపల్,కార్పొరేషన్లో 31.4 శాతం రిజర్వేషన్లు కల్పించి చేతులు దులుపుకున్నారని, రిజర్వేషన్ల అమలుకు కోర్టులు అడ్డు చెబుతున్నాయని,కేంద్రం ఆమోదం తెలుపడం లేదన్న కుంటి సాకులు చూపి స్థానిక ఎన్నికలు జపడంతో బీసీలు తీవ్రంగా రాజకీయంగా నష్టపోయారని,16 మంది మంత్రుల్లో జనాభన బీసీ సామాజికవర్గం నుండి కనీసం 7 గురు మంత్రులు ఉండాల్సింది, కానీ బీసీలు ముగ్గురు మంత్రులే ఉన్నారని, త్వరలో నియమించనున్న మరో ఇద్దరు మంత్రుల్లో బీసీలనే నియమించాలని,నామినేటెడ్ పోస్టుల్లో జనాభన బీసీలకు అవకాశాలు ఇవ్వాలని,చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నరేందర్ ప్రభుత్వాలను కోరారు.విద్యా మంత్రి సిఎం అయిన అరకొర నిధులే!బడుగుల చదువులకు భరోసా లేదు!నాణ్యమైన చదువులు సాగేదెలా!!రూ.3,24,234 కోట్ల బడ్జెట్లో విద్యకు కేవలం 26,108 కోట్లు మాత్రమే కేటాయింపు అన్యాయమని,విద్యా రంగానికి ప్రతి యేట 15 శాతం నిధులు కేటాయిస్తామన్నారని,విద్యకు కేటాయించిన అరకొర నిధులతో నాణ్యమైన విద్యను ఎలా అందిస్తారని,2 లక్షల జ్యాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి,స్కూటీల పథకం,విద్యా నిది రుణ పథకం బడ్జెట్లో ఊసే లేదనీ, విధ్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సుమారు రూ. 8,500 కోట్లకు గాను కేవలం 4 వేల కోట్లు కేటాయిస్తే చదువులు ఎలా కొనసాగుతాయని,మహాత్మా జ్యోతిరావు పూలే విదేశీ విధ్యానిది పథకంలో విద్యార్థుల సంఖ్యను,నిధులను మరింత పెంచాలని నరేందర్ కోరారు.బీసీల ఆత్మ గౌరవానికి,భద్రతకు "బీసీ రక్షణ చట్టం"తేవాలి! జన గణనలో బీసీ కుటుంబాలను లెక్కించాలి!!బీసీల ఆత్మ గౌరవానికి, భద్రతకు భంగం కలగకుండా ఉండేందుకు "బీసీ రక్షణ చట్టం"తేవాలని ఈ చట్టం ద్వార బీసీలపై జరిగే దాడులు, బెదిరింపులు, వేధింపులు, కులం పేరుతో దూషణలు, సామాజిక బహిష్కరణలను అరికట్టవచ్చని, కేంద్రం దేశవ్యాప్తంగా చేపట్టుచున్న జన గణనలో బాగంగా రాష్ట్రంలో ఏప్రిల్ 26 నుండి చేపట్టే జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించాలని,కేంద్రంలో పెండింగ్లో నున్న బీసీ బిల్లులను ఆమోదించాలని,కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాకనే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను పాలాస నరేందర్ కోరారు.

# కృష్ణవేణి స్కూల్స్‌లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలి బిజెపి నేత ప్రతాప రామకృష్ణ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో నేడు యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ పట్టణ సీనియర్ వైద్యురాలు డాక్టర్ పద్మలత శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర సభ్యులు ప్రతాప రామకృష్ణ, వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు బంగారుమయంగా ఉండాలంటే పాఠశాల దశ నుంచే మంచి పునాది అవసరమని పేర్కొన్నారు. అలాగే, పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థలో అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు విలువలను కూడా అలవర్చుకొని, భవిష్యత్తులో సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నారులు గ్రాడ్యుయేషన్ వేషధారణలో ఆకట్టుకోగా, తల్లిదండ్రులు వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుక విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుక చిన్నారుల జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రివేణి, మాధవి, ప్రశాంతి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.











# కామారెడ్డి మున్సిపల్ కమిషనర్?గా ఆర్డీవోకు బాధ్యతలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. నూతనంగా ఏర్పాటైన కౌన్సిల్ ఆగ్రహానికి గురైన కమిషనర్ రాజేందర్ రెడ్డి బడ్జెట్ సమావేశం జరిగిన శనివారమే సెలవుపై వెళ్లారు.వచ్చేనెల 12వరకు కమిషనర్ సెలవుపై వెళ్లినట్టుగా తెలుస్తోంది. అయితే అప్పటివరకు కామారెడ్డి ఆర్డీఓ ఎన్ వై గిరికి కమిషనర్ గా బాధ్యతలు అప్పగించారు. దాంతో ఆయన సోమవారం సాయంత్రం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను మున్సిపల్ ఛైర్?పర్సన్? ఇప్ప ఉమారాణి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కమిషనర్ సెలవుపై వెళ్లడంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. నూతన పాలకవర్గం ఆయనను సరెండర్ చేయాలని బడ్జెట్ సమావేశంలో తీర్మానం చేయడంపై ఆయన అసహనానికి గురైనట్లుగా తెలుస్తోంది. అందుకే ఆయన అదే రోజు సెలవు పెట్టి వెళ్లినట్లుగా ప్రచారం సాగుతోంది. అయితే ఏప్రిల్ 5న జనరల్ బాడీ సమావేశం జరగనున్న సందర్భంగా మరోసారి పాలకవర్గ సభ్యులు కమిషనర్?పై సరెండర్ తీర్మానం చేసే అవకాశాలు ఉన్నట్లుగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో కమిషనర్ సెలవుపై వెళ్లడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే టీపీవో గిరిధర్ సెలవులో ఉండగా కమిషనర్ సూచన మేరకే బడ్జెట్ సమావేశం రోజు వచ్చి మధ్యాహ్నమే వెళ్లిపోయినట్లుగా తెలుస్తోంది. ఆరోజు టీపీవో సెలవులో ఉండి సమావేశానికి రాకపోయి ఉంటే ఆయనపై సరెండర్ తీర్మానం చేసేవారు కాదన్న టాక్ వినిపిస్తోంది. అయితే కమిషనర్ ఏప్రిల్ 12వరకు సెలవుపై వెళ్లడంతో తిరిగి వస్తారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సరెండర్ చేసేవరకు చూడకుండా లాంగ్ లీవ్?లో వెళ్లే అవకాశాలు ఉన్నట్టుగా ప్రచారం సాగుతోంది.



# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కులం పేరుతో దూషణ బెదిరింపుల కేసులో ముగ్గురికి జైలు శిక్ష జరిమానా

పటిష్టమైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చేసిన అధికారులకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందనలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నేటి సమాజంలో కులం పేరుతో వివక్ష చూపడం, వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయడం అక్షరాలా నేరమని, అటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారికి చట్టం ముందు ఎటువంటి ఉపశమనం ఉండదని ఈ తీర్పు మరొకసారి స్పష్టం చేసింది. పిర్యాదుదారుడు మల్వత్ బాలు నాయక్, తండ్రి గోపియా నాయక్, కామారెడ్డి పట్టణంలోని గోదాం రోడ్‌లో "దేవి ఐ కేర్ క్లినిక్ ఓ ఆప్టికల్ షాప్" నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. అదే ప్రాంతంలో ఉన్న "లియో ఆప్టికల్స్ ఐ క్లినిక్" యజమాని నరసింహారెడ్డి, తన వ్యాపారం సరిగా నడవడం లేదనే భావంతో గత మూడు నెలలుగా పిర్యాదుదారుని వేధిస్తూ, 'నువ్వు ఇక్కడ షాప్ పెట్టడం వల్ల నాకు వ్యాపారం దెబ్బతిన్నది, నీ అంతు చూస్తా' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు తేదీ 19-04-2022 ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో, పిర్యాదుదారుడు తన షాప్‌లో పనిచేస్తుండగా, నరసింహారెడ్డి తన సోదరులు రాజు, శ్యామ్‌లతో కలిసి షాప్‌లోకి బలవంతంగా ప్రవేశించి, షాప్‌లోని కుర్చీలు, అద్దాలు మరియు ఇతర వస్తువులను ధ్వంసం చేశారు. అనంతరం నరసింహారెడ్డి ఫ్లోర్ క్లీనింగ్ కట్టెతో పిర్యాదుదారునిపై దాడి చేసి, ప్రాణహాని కలిగిస్తానని బెదిరించాడు. అతని సోదరులు రాజు, శ్యామ్‌లు కూడా పిర్యాదుదారునిపై దాడి చేశారు. ముగ్గురు నిందితులు కలిసి పిర్యాదుదారుని కులం పేరుతో అవమానకరంగా దూషించి, షాప్ నుంచి బయటకు లాగి రోడ్డుపై కూడా దాడి చేశారు. ఈ ఘటనపై తేదీ 20-04-2022 నాడు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సమయంలో కుటుంబ సభ్యులు,



కాలనీవాసులు మరియు పరిసర ప్రాంతాల వారిని విచారించి, తగిన సాక్ష్యాధారాలను సేకరించారు. అనంతరం నిందితులు సోమన్నగారి నర్సిమ్లు, సోమన్నగారి శ్యామ్ , సోమన్నగారి రాజు అరెస్టు చేసి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం, కులం పేరుతో దూషణ మరియు బెదిరింపుల నేరాలు రుజువవడంతో, నిజామాబాద్ సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ ఓ సెషన్స్ జడ్జ్ (రాజ/రూ కోర్టు) టి. శ్రీనివాస్ ముగ్గురు నిందితులకు 1 సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 4,500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో పోలీసు తరఫున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. దయాకర్ గౌడ్ ని, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి కామారెడ్డి ఎస్ఐ జి. రాములు, అప్పటి కామారెడ్డి డీఎస్పీ ఎం. సోమనాథం, ప్రస్తుత కామారెడ్డి ఎస్‌హెచ్ఓ నరహరి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారులు ఏఎస్ఐ రాజేశ్వర్, శ్రీనివాస్ మరియు సీడీఓ ఎస్. విజయ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 18 రోజుల ఆదాయం:







నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 18 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.రూ .93,52,748/- నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా, మిశ్రమ బంగారం -- 60 గ్రాములు,100 మిల్లి గ్రాములుమిశ్రమ వెండి -- 2 కిలోల 900 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు.ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి రాజమౌళి (కరీంనగర్ ఏసీఆఫీస్) , పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ర్యాలీ మార్గాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ

ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలన -- అధికారులకు కీలక ఆదేశాలు

శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఏప్రిల్ 02న హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న శోభాయాత్ర మార్గం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు.ర్యాలీ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ సాగే రూట్ మ్యాప్‌ను పరిశీలించిన వారు, మార్గంలోని ప్రధాన కూడళ్ల ను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణ , బందోబస్తు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.అనంతరం ర్యాలీ నిర్వహణ ప్రతినిధులతో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వేడుకలను క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ, పట్టణంలోని ముఖ్య మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు , సీసీటీవీల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.ఇతరులకు ఇబ్బంది కలగకుండా భక్తులు , నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్.హెచ్.ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్ , ఇతర









శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యార లక్ష్మి కుటుంబాన్ని పరామార్శించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్, మాచారెడ్డి మాజీ జడ్పీటిసి సభ్యురాలు గ్యార లక్ష్మి మృతి చెందడంతో ఆమె పార్తివ దేహానికి టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్యార లక్ష్మి స్వగ్రామం పోతారం గ్రామంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం తెలిపారు.గ్యార లక్ష్మి జడ్పీటిసి సభ్యురాలుగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని కొనియాడారు. ఆయన వెంట డీసీసీ ఉపాధ్యక్షులు నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, పంపరి లక్ష్మణ్, కౌన్సిలర్ తాటి ప్రసాద్,మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్,జమీల్, జూలూరి సుధాకర్,చాట్ల వంశీ,సాయిబాబా,నాయకులు రాజశేఖర్, అరుణ్, తదితరులు ఉన్నారు.





# బోధన్ లో హనుమాన్ జయంతి ర్యాలీ.







**ఆర్గనైజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్....**

**డి.జె వాడకం పూర్తిగా నిషేధం...**

నీలగిరి వార్త:: బోధన్ న్యూస్

బోధన్ లో హనుమాన్ జయంతి నిర్వహణ సందర్భముగా నేడు బోధన్ లయన్స్ క్లబ్ యందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సి పి సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. హనుమాన్ జయంతి శోభాయాత్ర ర్యాలీ నిర్వహకులతో వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ర్యాలీలో పాటించవలసిన నియమ నిబంధనలు క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహం జరుపుకోవాలని ర్యాలీ పూర్తిగా ఆధ్యాత్మికముగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు మరియు సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హనుమాన్ జయంతి శోభాయాత్రను గత సంవత్సర క్రితం జరిగిన మాదిరిగానే అనుమతి గలదు అదే రూట్ లో నిర్వహించాలి కొత్త రూట్ లకు అనుమతి ఎలాంటిది లేదు పాత రూటు ప్రకారమే అనుమతి గలదు. నిర్వాహకులు తప్పనిసరి వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి వారికి ముందుగానే ర్యాలీకి సంబంధించి నటువంటి సూచనలు తెలియజేయాలి అన్నారు. డిజె సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధమని తెలియజేశారు. డ్రోన్లు వాడకం నిషేధమని తెలిపారు. ఈ సమావేశంలో ర్యాలీ ఆర్గనైజర్లు వారి సందేహాలు సలహాలు పోలీస్ కమిషనర్ స్వీకరించారు. ఈ సమావేశంలో బోధన్ ఏసిపి పి. శ్రీనివాస్ , బోధన్ ఎస్. హెచ్. ఓ వెంకట్ నారాయణ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , సిఐలు , ఎస్సైలు మరియు హిందూ ధర్మ ప్రచార మండలి ప్రవీణ్ గుప్తా , ఆర్గనైజషన్ గోపి , విశ్వ హిందూ పరిషత్ శ్రీ హరి కృష్ణ రెడ్డి , మారుతీ మందిరం పూజారి ప్రవీణ్ మహారాజ్ , లయన్స్ క్లబ్ , బజరంగ్దళ్ , ఆర్య సమాజ్ , తదితరులు పాల్గొనడం జరిగింది ...

# మామిడిపల్లిలో ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర...



**హనుమాన్ భక్తులతో శోభ యాత్రలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి...**

నీలగిరి వార్త: : ఆర్మూర్ న్యూస్

ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో వీర హనుమాన్ విజయ యాత్ర ఘనంగానిర్వహించబడింది ఈ యాత్రలో హనుమాన్ మాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హనుమాన్ మాల భక్తులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. మామిడిపల్లి నుండి శివాజీ చౌక్ వరకు జరిగిన ఈ ర్యాలీలో పెర్కిట్ ప్రాంతానికి చెందిన హనుమాన్ మాల భక్తులు కూడా పాల్గొని భక్తి గీతాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, వీర హనుమాన్ విజయ యాత్రలో భక్తులు ఎంతో ఆధ్యాత్మికతతో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో హనుమాన్ మాల ధరించిన ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ ఆ పవిత్రతనుకాపాడుతున్నారని ప్రశంసించారు. హనుమాన్ భక్తులకు ఆయన విజయ యాత్ర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి ఐక్యతను, భక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, యువకులు భారీగా పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర








**విజయ యాత్రలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.**

**ఆర్మూర్ ఫౌండేషన్ సభ్యులు**

**హనుమాన్ మాల భక్తులు బిజెపి నాయకులు బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, శోభయాత్రలో.**

**ర్యాలీలో హనుమాన్ భక్తులు భక్తి శ్రద్ధలతో, భక్తి పాటలతో ఆనందోత్సవం..**

నీలగిరి వార్త: : ఆర్మూర్ న్యూస్

ఆర్మూర్ పట్టణంలో వీర హనుమాన్ విజయ యాత్ర భక్తిశ్రద్ధలతో,ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ విజయ యాత్రలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మామిడిపల్లి నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గోల్ బంగ్లా వరకు భక్తుల జయజయధ్వానాల మధ్య కొనసాగింది. హనుమాన్ మాల భక్తులు, బీజేపీ నాయకులు, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, వివిధ ఫౌండేషన్ సభ్యులు, యూత్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారు. భక్తి పాటలు, జై శ్రీరామ్ నినాదాలతో పట్టణం మారుమోగింది. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ విజయ యాత్రలో భక్తులు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రజల్లో భక్తి, ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, సుమారు 500 మంది సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. రహదారి మార్గాలను సక్రమంగా నిర్వహిస్తూ యాత్ర సజావుగా సాగేందుకు సహకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. యాత్రలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఆర్మూర్ ఈ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, అయ్యప్ప ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయ యాత్రను ఘనంగా ముగించారు.



# కామారెడ్డి రూరల్ సీఐ రామన్ బదిలీ..

నీలగిరి వార్త: కామారెడ్డి న్యూస్


కామారెడ్డి జిల్లా ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన కామారెడ్డి రూరల్ సీఐ రామన్ బదిలీ కావడం పట్ల స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదాశివనగర్ సీఐగా తన సేవలను ప్రారంభించిన రామన్, తరువాత కామారెడ్డి రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించి దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించారు.

ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో ప్రజలకు చేరువై, సమస్యలను పరిష్కరించడంలో ఆయన ప్రత్యేకమైన శైలిని ప్రదర్శించారు. కామారెడ్డి ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడడంలో కీలక పాత్ర పోషించిన రామన్, ప్రజల మన్ననలు పొందారు. ప్రభుత్వం ఆయనను హైదరాబాదులోని ఐజి కార్యాలయానికి బదిలీ చేయడం జరిగింది. గత కొంతకాలంగా ఆయన బదిలీపై ప్రచారం సాగుతుండగా, అనేక మంది అధికారులు ఈ స్థానానికి ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రామన్ బదిలీ ఖరారు కావడం జరిగింది. సీఐ రామన్ బదిలీ వార్తతో స్థానిక ప్రజలు ఆశ్చర్యానికి గురవడంతో పాటు బాధ వ్యక్తం చేస్తున్నారు. “రామన్ లాంటి నిబద్ధత కలిగిన అధికారి మా ప్రాంతానికి దొరకడం అదృష్టం. ఆయన ఎక్కడ ఉన్నా న్యాయం చేయాలని, త్వరలోనే డీఎస్పీగా ప్రమోషన్ పొంది మళ్లీ మా ముందుకు రావాలని కోరుకుంటున్నాం” అని ప్రజలు అభిప్రాయపడ్డారు.



# టాక్స్ అధికారుల అతి ఉత్సాహం





**మూగజీవులను సైతం వదలని కర్కొషకులు**

**డబ్బు మత్తులో మానవత్వం మరిచిన అధికారులు**

నీలగిరి వార్త:/కుత్బుల్లాపూర్:

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టాక్స్ వసూళ్ల కోసం మున్సిపల్ శాఖ అధికారులు మానవత్వం మరిచారు. వసూళ్లే లక్ష్యంగా పెట్టుకొని టాక్స్ కట్టని సంస్థల పై దాడులు చేపట్టిన సర్కిల్ కమిషనర్. మూగజీవాలను సైతం వదలకుండా ఇబ్బందులు పెట్టారని బాధితులు వాపోయారు. కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కార్యాలయం పరిధిలోని గాజులరామారం సర్కిల్లో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల విషయంలో ప్రజలను పీడిస్తున్నరాని మండి పడ్డారు. ప్రభుత్వం విధించిన గడువు లో ఖజానా పెంచేందుకు కార్పొరేషన్ అధికారులు షాపులను సీజ్ చేయడమే కాకుండా,అందులో పని చేసే వర్కర్ల ఫోన్లు లాక్కుని వెళ్లడం విస్మయానికి గురిచేసింది. గాజులరామారం సర్కిల్ పరిధి మల్లారెడ్డి నగర్ లో జరిగి నంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మణికంఠ కార్ సర్వీస్ సెంటర్ పై ఉన్న ట్యాక్స్ విషయంలో అధికారులు అతి ఉత్సాహ ధోరణిని ప్రదర్శిస్తూ,తమ షాపులో పని చేసే వారి ఫోన్లు లాక్కుని ట్యాక్స్ చెల్లించి ఫోన్ తీసుకోండి అని దౌర్జన్యంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ షాపుకు తాళాలు వేసి వెళ్లిపోయారని బాధితులు వాపోయారు. మరో పక్క షాపులో పెంచుకుంటున్న కుక్కలను,బైటికి పంపించి తాళం వేయండి అని చెప్పిన వినకుండా,మూడు కుక్కలను లోపలే ఉంచి తాళం వేసి వెళ్లారని ఆరోపించాడు కార్ షాపు యజమాని సంతోష్ రెడ్డి. మూగజీవులని కూడా చూడకుండా వాటిని లోపల పెట్టీ తాళం వేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మూగ జీవులకు ఎండాకాలంలో నీళ్లు పెట్టాలని ఎంత బ్రతిమిలాడిన వినలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటే పరవాలేదు కానీ,ట్యాక్స్ వసూలు చేసే విధానం ఇదా అంటూ స్థానికులు గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాజులరామారం సర్కిల్ కార్యాయం కి వెళ్లి కుక్కలు(పెంచుకుంటున్న పెట్స్) ఎండ తీవ్రత వల్ల ఇబ్బంది పడుతున్నాయని ,వాటిని బయటకు వదిలి షాపు మూసేయండి అని వేడుకున్నా డీసీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశాడు నిర్వాహకుడు.